
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 26 నవంబర్ 2022
5
తిరుపతి



నేడు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం :కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 26న ఉదయం 10.30 గంటలకు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు కె.నారాయణ స్వామి అద్యక్షతన జరగనున్నట్లుకలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు రాష్ట్ర ఇంధన, అటవీ, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొంటారని తెలిపారు.

హింసకు వ్యతిరేకంగా పోరాడదాం : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం(ఐద్వా) నవంబరు 25 నుండి డిసెంబర్ 10 వరకు హింసా వ్యతిరేక పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా తిరుపతిలో బాలాజీ కాలనీ నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం జయంతి, డాక్టర్ పి.సాయి లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై హింస రోజురోజుకూ పెరిగిపోతోందని, అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. మహిళలపై హింస అత్యాచారాలకు పాల్పడే దోషులను కఠినంగా శిక్షించాలని, పెండింగ్ లో ఉన్న కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నడిపి దోషులను కఠినంగా శిక్షించాలని, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలపై హింస పెరగడానికి కారణమైన మద్యం, గంజాయి, డ్రగ్స్, ఫోర్న్ చానల్స్ వంటి వాటిపై ప్రభుత్వం నియంత్రణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని హింసకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



మహిళలపై హింసను నిరసిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో తిరుపతి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం

మహిళలు స్వయం శక్తిమంతులు కావాలి: కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రభుత్వ సహకారం, రాజ్యంగ హక్కులతో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయం శక్తి మంతులు కావాలని, సమానత్వం అన్నది కంటిచూపు మేరలో పొందాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళలపై వేదింపుల నిరోధం, నిషేధం, పరిహారం కార్యక్రమాలపై జాతీయ స్థాయిలో నెల పాటు జరగనున్న ప్రచార కార్యక్రమ అవగాహనా సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని, అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ లింగ వివక్షత ముగింపు జరగాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను గ్రామీణ స్థాయి నుండి మహిళలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీలు సమావేశాలు నిర్వహించి ప్రజాప్రతినిధులను పాల్గొనే విధంగా భాగస్వాములను చేయాలని, మహిళల హక్కులను తెలియజేయాలని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వం కల్పిస్తున్న 50 శాతం మహిళా రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆడా, మగ తేడా లేకుండా హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ప్రధానంగా మగ బిడ్డే కావాలనే ఆలోచనా విధానం మారాలని స్త్రీ ల హక్కులు, భాద్యతలు, గృహ హింస చట్టాలు వంటివి అవగాహనతో హక్కులను పొందాలని అన్నారు. 'మహిళలచే కూతురైనా, కొడుకైనా తారతమ్యం చూపమని, బాల్య, బలవంతపు వివాహాలకు గృహ హింసకు మేము వ్యతిరేకమని, సమాన ఆస్తి హక్కు కల్పిస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పురుషులచే తాము హింసకు వ్యతిరేకమని, స్త్రీ లకు తగినంత గౌరవం ఇస్తామని, మహిళలకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిడి లు డి ఆర్ డి ఎ జ్యోతి, మెప్మా రాధమ్మ, మహిళా శిశు సంక్షేమం జయలక్ష్మి, డి పి ఓ రాజశేఖరరెడ్డి, డి ఇ ఓ శేఖర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - తిరుమల

కరోనా తర్వాత సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, నిలుపుదల చేసిన బ్రహ్మోత్సవ బహుమానం యధావిధిగా టిటిడి ఉద్యోగులకు ఇవ్వాలని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు.బ్రహ్మోత్సవ బహుమానం గత 30 సంవత్సరాలుగా బోనస్‌కి బదులుగా బహుమానం గా చెల్లిస్తున్నారని, గత రెండు సంవత్సరాలుగా కరోనా నేపధ్యంలో టీటీడీ శ్రీవారి ఆదాయం తగ్గినందున చెల్లించలేదని, ఈ సంవత్సరం శ్రీవారి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగి హుండీ ఇతర ఆదాయాలు పెరిగాయని, కావున గతంలో చెల్లించిన విధంగా బహుమానం 16000 రూపాయలు చెల్లించాలని టీటీడీ చైర్మన్ ని కోరారు. అదేవిధంగా బ్రహ్మోతవ బహుమానం ఇక మీదట ఇవ్వరని, లేకపోతే తిరుమలలో పనిచేసే వారికి మాత్రమే చెల్లిస్తారని ప్రచారం జరుగుతోందని, ఈ అనవసర చర్చలకు అవకాశం ఇవ్వకుండా టీటీడీ ఉద్యోగులకు గతంలో వున్న సౌకర్యాలను ప్రధానంగా బ్రహ్మోతవ బహుమానం , టీటీడీ ఉద్యోగుల ఫీజ్ రియంబర్స్మెంట్, టీటీడీ ఉద్యోగుల వెల్ఫేర్ ఫండ్ ను యధాతథంగా చెల్లించాలని కోరారు. స్పందించిన చైర్మన్ అధికారులతో మాట్లాడి తదుపరి ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

వ్యర్థాల రీసైక్లింగ్‌తో సంపద సృష్టి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సమాజంలో పనికిరాని వ్యర్థాల ద్వారా సంపద సృష్టి జరుగుతోందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. స్కాచ్ అవార్డుల కేటగిరికి సంబంధించి శుక్రవారం దేశంలోని ఎంపిక కాబడిన ప్రధాన నగరాల నుండి వర్చువల్ విధానంలో స్కాచ్ అవార్డుల సెలక్షన్ కమిటితో జరిగిన సమావేశంలో అనుపమ అంజలి తన ప్రజెంటేషన్ గురించి వివరిస్తూ ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పెసిలిటి కేటగిరిలో తమ తిరుపతి కార్పొరేషన్ నామినేషన్ వేయడాన్ని వివరిస్తూ తడి, పొడి వ్యర్థాల ప్రాససింగ్ చేయడం ద్వారా వస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఇండ్ల వద్ద నుండే తడిపొడి చెత్తను విడదీసి సేకరించి ప్లాంట్ కు తరలిస్తున్నామని, అక్కడ తడి చెత్తను ఎరువులుగా మార్చి వ్యవసాయదారులకు తక్కువ ధరతో అందించడం జరుగుతోందని, పొడి చెత్తలోని ప్లాస్టిక్ ను సిమెంట్ ఫ్యాక్టరీలకు అమ్ముతున్నామని, భవన వ్యర్థాలను రోడ్ సైడ్ వేసే టైల్స్, రోడ్ల నిర్మాణాలకు, గుంతలు పూడ్చేందుకు ఉపయోగిస్తున్నామని, అదేవిధంగా మురికినీటని అనేక దశల్లో శుద్ధి చేసి ఫ్యాక్టరీలకు ఆ నీటిని అమ్మడం జరుగుతోందన్నారు. బయో గ్యాస్ ను ఉత్పత్తి చేస్తున్నామని దశ్య రూపంలో వివరించారు. వ్యర్థాలు పేరుకుపోయి జన జీవనానికి ఏమాత్రం అడ్డంకి కాకుండా దాదాపు అన్ని వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఏయికామ్ టీమ్ లీడర్ బాలాజీ సింగ్ థాకూర్ పాల్గొన్నారు.

21న 20వేల గృహప్రవేశాలు జరగాలి

తిరుపతి టౌన్ : జిల్లాలోని వైఎస్ఆర్ జగనన్న కాలనీలలో డిసెంబర్ 21 న కనీసం 20 వేల గృహ ప్రవేశాలు జరగాలని, ఇప్పటికీ ప్రారంభించని గృహాలు డిసెంబర్ 31 నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాలని గృహ నిర్మాణ సంస్థ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ లే ఔట్ నందు నిర్మాణాలలో ఉన్న గృహాలను, పూర్తి అయిన గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా నిర్వహించిన సమీక్షలో తిరుపతి మినహా అన్ని చోట్ల 60 శాతం పైగా పురోగతి ఉందని, దీనివల్ల జిల్లా పురోగతిపై ప్రభావం చూపుతుందని అన్నారు. డిసెంబర్ 31 నాటికి జియో ట్యాగింగ్, గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. గృహ నిర్మాణ సంస్థ పి.డి. చంద్రశేఖర్ బాబు, తొండవాడ లే ఔట్ పర్యటనలో ఎంపిడిఓ వెంకట నారాయణ పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు


ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్యశాఖలోని ఆరోగ్యశ్రీ పథకంలో దాదాపు 15 సంవత్సరాలుగా ఆరోగ్యమిత్రలు పనిచేస్తున్నారని, ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కీలకభూమిక పోషిస్తున్నది ఆరోగ్యమిత్రలేనన్నారు. రోగి హాస్పటల్ వచ్చినప్పటి నుండి తిరిగి ఇంటికి చేరే వరకు, ఇంటికి వచ్చిన తర్వాత వారి యోగక్షేమాలపై ఫీడ్ బ్యాక్ తీసుకునే వరకు ఆరోగ్యమిత్రలు కషి చేస్తున్నారు. అయినా వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరిలో అత్యధికులు డిగ్రీలు, ఉన్నత విద్యార్హతలు కలవారే. సరైన వేతనాలు లేక, కుటుంబ భారం మోయలేక మానసిక వ్యధను అనుభవిస్తున్నారు. వీరు రాష్ట్ర ప్రభుత్వంలోని గ్రూప్ 3 కేడర్ల ఉద్యోగులతో సమానంగా లేదా అంతకన్నా ఎక్కువగా పనిచేస్తున్నారని, కానీ వీరికి చెల్లిస్తున్న వేతనాలు కేవలం రూ.15 వేలు మాత్రమేనని తెలిపారు. జీవో నంబర్ 7 ప్రకారం కనీస వేతనం 21,500 ఇవ్వాలని డిమండ్ చేశారు. విధి నిర్వహణలో ఉండగా ప్రమాదంలో మృతిచెందిన వారికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఏపీ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విషెస్ కౌన్సిల్ చైర్మన్ వై.ప్రవీణ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి వరప్రసాద్, బద్రీనాథ్ హాజరయ్యారు. వై ప్రవీణ్ మాట్లాడుతూ యేసు పుట్టుక గురించి, ఆయన పంచిన ప్రేమ గురించి వివరించారు. క్రైస్తవులందరూ ఏసుక్రీస్తు మాదిరిగ జీవించాలని సాక్ష్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా 500 మంది పాస్టర్స్ కి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు .అనంతరం 60 కేజీల క్రిస్మస్ కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శామ్యూల్ పాల్, బిషప్ బాలరాజు, బిషప్ పాపఫ్, బిషప్ నవీన్ కుమార్, విషప్ రిషిశామ్యూల్ పాల్గొన్నారు.



ఫిష్ రైడ్ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీకాళహస్తి కి చెందిన ప్రముఖ నవయుగ హోటల్ నిర్వాహకులు తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ రైడ్ రెస్టారెంట్ ను వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక డిఆర్‌మహల్ రోడ్డులోని టీవీఎస్ షోరూం సమీపంలో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ హోటల్ రంగంలో సుమారు 55 సంవత్సరాలు అనుభవం కలిగిన నారాయణ తిరుపతిలో రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆ హోటల్ అధినేత వి ఎల్.నారాయణ మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన అన్ని రకాల ఆహార పదార్థాలు ఇక్కడ లభ్యమవుతాయన్నారు. ముఖ్యంగా అన్ని రకాల ఫిష్ వెరైటీలు వినియోగదారులకి అందిస్తున్నట్లు తెలిపారు. చైనీస్, తందూరి, సౌత్ ఇండియా ఆహార పదార్థాలను కస్టమర్ల అభిరుచి మేరకు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిషేక్ రెడ్డి, వైయస్ మాధవి లత, డాక్టర్ శీలా, డాక్టర్ భాస్కర్, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



'పట్టు' గుట్టు 'పెరుమాళ్' కెరుక

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'పట్టు'గుట్టు 'పెరుమాళ్' కెరుక అనే నినాదంతో కాంచిపురం పెరుమాళ్ సిల్క్సను ఈ నెల 28న తిరుపతిలో ప్రారంభించనున్నట్లు ఆ షోరూమ్ అధినేత భయ్యా శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వివిమహల్ రోడ్డులోని మెగామెడికల్స్ పక్కన నూతనంగా షోరూం ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ వస్త్ర రంగంలో అనేక ఏళ్ల అనుభవంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వస్త్ర దుకాణాలను ఏర్పాటు చేశామన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే పలు వస్త్రదుకాణాలను ఏర్పాటు చేసి, వినియోగదారుల మన్ననలను పొందామన్నారు. ఇప్పటి వరకు కుటుంబ సమేతంగా షాపింగ్ చేసేలా వస్త్ర దుకాణాలను ఏర్పాటు చేశామని, పెరుమాళ్ సిల్క్సలో కేవలం మహిళలకే ప్రత్యేకంగా వస్త్రదుకాణం ప్రారంభిస్తున్నామన్నారు. దీని ద్వారా మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా షాపింగ్ చేసేందుకు పెరుమాళ్ సిల్క్సను నెలకొల్పామన్నారు. సాధారణంగా పెద్ద పెద్ద వస్త్ర దుకాణాల్లో అందరూ నిల్చోని షాపింగ్ చేస్తారు. పెరుమాళ్ సిల్క్స మాత్రం మహిళలు కూర్చొని షాపింగ్ చేసే సౌకర్యం కల్పించామన్నారు. ఇక్కడ రూ.100 నుంచి లక్ష రూపాయలు విలువ చేసే అన్ని రకాల చీరలు లభిస్తాయన్నారు. పెరుమాల్ సిల్క్సలో కొన్ని వేల రకాల చీరలు, 40 నుంచి 50 రకాల బ్రాండ్ల శారీలు లభ్యమవుతాయన్నారు. దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదిన తిరుపతిలోని వివి మహల్ రోడ్డులో కాంచిపురం పెరుమాళ్ సిల్క్సను ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి గన్నవరం పీఠాధిపతి కమలానంద భారతీస్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

28న పెరుమాళ్ సిల్క్స్ ప్రారంభం





ఆర్టీసీ కార్మికుల నిరసన

సూళ్లూరుపేట : డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. హైర్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం పేరిట జరుగుతున్న అన్యాయాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రటరీ రవి, రీజినల్ ఉపాధ్యక్షులు రమణయ్య, డిపో కార్యదర్శి సాల్మన్ పాల్గొన్నారు.

శ్రీసిటీ ఐమాప్ పరిశ్రమచే 14 లక్షలతో...

తడ ఐటిఐ భవనానికి మరమ్మతులు

పజాశక్తి - వరదయ్యపాళెం

శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ వితరణతో మరమ్మత్తులు చేపట్టిన తడ ఐటిఐ భవనాన్ని ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. గతంలో ఈ కళాశాల ఆవరణలో నిరుపయోగంగా వున్న నాలుగు గదుల భవనాన్ని (వెల్డింగ్ గదితో సహా) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 14 లక్షల రూపాయల వెచ్చించి అత్యంత అధునాతన భవనంగా తీర్చిదిద్దారు. తరగతి గదుల్లో ఫర్నిచర్, ఇతర ల్యాబ్ పరికరాలను మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో ఐమాప్ సీఎస్సార్ చర్యలను అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. గత 12 సంవత్సరాలుగా నిరంతర ప్రక్రియగా విద్యా సంస్థల మౌళిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కషి చేస్తున్నామన్న ఆయన, మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రీసిటీ ప్రాంతంలో పలు ప్రభుత్వ పాఠశాలలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర వసతుల కల్పనకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ కార్యక్రమాల్లో భాగంగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో 77 లక్షలకు పైగా ఖర్చు చేసింది. కార్యక్రమంలో ఐమాప్ ప్రతినిధులు, ఉద్యోగులు, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, తడ ఐటిఐ అధ్యాపక బృందం, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



వేడుకగా అమ్మవారి గరుడసేవ

ప్రజాశక్తి - తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం రాత్రి అమ్మవారు శ్రీవారి పాదాలు ధరించి గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు.అమ్మవారి గరుడసేవ రోజున శ్రీవారి స్వర్ణ పాదాలు అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. గరుడసేవ రోజున తిరుమలలో స్వామివారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుత్మంతునిపై విహరిస్తారు. అదే గరుడసేవ తిరుచానూరులో అమ్మవారికి జరుగుతున్నపుడు శ్రీవారు తనకు గుర్తుగా పాదాలను పంపుతున్నారని ఐతిహ్యం. శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంఎల్ఎ, టిటిడి బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, శ్రీరాములు, జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఈఈ నరసింహమూర్తి, విఎస్‌ఒలు బాల్‌రెడ్డి, మనోహర్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, ఎఇఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీటీడీ మహిళా ఉద్యోగుల సారె

తిరుచానూరులో జరుగుతున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా టీటీడీ మహిళా ఉద్యోగులు శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారుల సతీమణులతో పాటు ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓలు పార్వతి, వరలక్ష్మి, డెప్యూటీ ఈఓలు నాగరత్న, జగదీశ్వరి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, టీటీడీ మహిళా ఉద్యోగుల ప్రతినిధి హేమలత పాల్గొన్నారు.

సారె ఊరేగింపు చక్కగా చేయండి : కమిషనర్

శ్రీ పద్మావతి అమ్మవారికి తిరుమల నుండి తీసుకువచ్చే సారె ఊరేగింపు మార్గంలో పారిశుధ్యం, తదితర ఏర్పాట్లు చక్కగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పంచమీతీర్థం రోజున సారె ఊరేగింపు జరిగే మార్గాల్లో రోడ్డు లో ఎటువంటి గుంతలు లేకుండా పూడ్చి తారు రోడ్డు వేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా చెత్త చెదారం లేకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ. లు దేవిక, గోమతి, రవీంద్రారెడ్డి ఉన్నారు.

పంచమికి సకల ఏర్పాట్లు : టిటిడి చైర్మన్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన పంచమీతీర్థం కార్యక్రమం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. శుక్రవారం రాత్రి జరిగిన అమ్మవారి గరుడ వాహన సేవలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. నవంబరు 28వ తేదీ సోమవారం పంచమీతీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారెను తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. పంచమిరోజు ఉదయం 11.40 గంటల నుండి 11.50 గంటల మధ్య పుష్కరిణిలో పంచమీతీర్థం చక్రస్నానం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. భక్తుల భద్రత కోసం 2500 మంది పోలీసు బలగాలతో పాటు, టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. టీటీడీ సిబ్బందితోపాటు దాదాపు 1000 మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందిస్తారని తెలిపారు.

సాంస్కృతిక శోభ

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తిరుచానూరు ఆస్థానమండపంలో ఉదయం 5 నుండి 6 గంటల వరకు శ్రీ హరిబాబు, శ్రీ శ్రీనివాసులు బందం మంగళధ్వని, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులతో వేద పారాయణం నిర్వహించారు





సామాజిక సేవే సంతృప్తి

'ప్రజాశక్తి'తో తిరుచానూరు సర్పంచి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజాసేవ, సామాజిక సేవే ఆత్మసంతృప్తి ఇస్తుందని తిరుచానూరు సర్పంచి కీరకట్టు రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక తిరుచానూరులోని ఆయన నివాసం వద్ద తనను కలిసన 'ప్రజాశక్తి'తో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో పుట్టడంతో తమ తల్లిదండ్రుల తోడ్పాటుతో సేవామార్గం వైపు ఎక్కువ మక్కువ పెంచుకున్నానని తెలిపారు. చంద్రగిరి ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రోత్సాహంతో ప్రజాసేవ చేయాలని రాజకీయాల్లోకి ప్రవేశించానని తెలిపారు. నిత్యం క్రమం తప్పకుండా ఏదో ఒక సామాజిక సేవ చేస్తూ పదిమందికి సహాయపడుతున్నానాని, తాను చేసే కార్యక్రమాలకు మిత్రులు, శ్రేయోభిలాషులు, తిరుచానూరు యువత సహకరిస్తుండడంతో రెట్టించిన ఉత్సాహంతో ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కరోనా వంటి సమయంలో ఎవ్వరి ఆర్థిక సహాయం లేకున్నా ఎంఎల్ఏ చొరవతో పంచాయతీలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రతి ఏడాదీ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు, యాత్రికులకు అన్నదానం క్రమం తప్పకుండా చేస్తున్నామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన పంచమీతీర్థం రోజు సొంత ఖర్చులతో, స్నేహితులు, తిరుచానూరు యువత సహకారంతో లక్ష మందికిపైగా భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ, భక్తుల మన్ననలకు పాత్రులమయ్యామని తెలిపారు. ఈ ఏడాది ఈ నెల 28న జరగనున్న పంచమీతీర్థం రోజు లక్ష మందికిపైగా భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలను అందించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ చేపట్టామని వెల్లడించారు. తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాజీ ఎంపీని కలిసిన రాకేష్ రెడ్డి



ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: మాజీ ఎంపీ కెవిపి రామచంద్రను, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన గిడుగు రుద్రరాజులను, హైదరాబాదులో నూతనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎంపికైన పోచారం రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి పదవిని అప్పగించినందుకు పార్టీ కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

గోశాల సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గోవుల సంరక్షణ, గోశాల నిర్వహణపై శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ గోశాల సంరక్షకులకు శ్రీకాళహస్తి వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. శ్రీకాళహస్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ని శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో వారికి తిరుపతిలోని టి.టి.డి వారి ఎస్వీ గోసంరక్షణ శాలకు తీసుకెళ్ళి శిక్షణ, మెళకువలు నేర్పించారు. గోశాల సిబ్బందిలో నైపుణ్యత, ఆరోగ్య భావం పెంపొందించి వారి ఉంటేనే గోవుల సంరక్షణ సాధ్యపడుతుందని డాక్టర్ శ్రీకాంత్ బాబు తెలిపారు. టీటీడీ గోశాల ఏ.డి డాక్టర్ సుమన్ కుమార్ గోశాలలో అమలవుతున్న దిన చర్యలు, పశువుల దాణా, నీటి వసతి, పరిశుభ్రత, పాల ఉత్పత్తి, పశు ఆరోగ్యం పశు గ్రాసం, తదితర అంశాల గురించి వివరించారు. గోశాల ఇంచార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో

వైభవంగా గ్రాండ్ పేరెంట్స్ డే

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులలో సత్సంబంధాలు, కుటుంబ వ్యవస్థ కనుమరుగవకుండా ఉండాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అకాడమిక్ బాలాజీ గ్రాండ్ పేరెంట్స్ను దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అమ్మానాన్నల అనుబంధం, అమ్మమ్మ, నానమ్మల అనురాగం, తాతయ్య లాలన గురుభక్తి, శిష్యానురక్తి అలవర్చుకోవడానికి చేసే దీని ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యం, వ్యాఖ్యాతలు, వీక్షించిన పెద్దలందరిని ఆకట్టుకున్నాయి. పేరెంట్స్ ఆనందంతో వారి వారి మనోభావాలను వ్యక్తపరిచారు. శ్రీ ప్రైమరీ ఉపాధ్యాయ బృందంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల వివరాలు నమోదు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: డిసెంబరు నెల పూర్తిగా గ్రోత్ డ్రైవ్ జరుగుతున్నందున ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఎత్తుబరువులు, ఆరోగ్యంపై అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేయాలని సిడిపిఓ రాజమ్మ తెలిపారు. శుక్రవారం యడవాపల్లి గ్రామంలో సూపర్వైజర్ చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో సిడిపిఓ రాజమ్మ పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. బాల్యవివాహాలు, లింగవివక్ష పై అవగాహన కల్పించి అలాంటి సంఘటనలు జరుగుతుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి అరికట్టాలని సూచించారు. పిల్లలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


టిడిపి ఇన్‌ఛార్జి హేమలతకు సన్మానం

ప్రజాశక్తి - కేవిబిపురం: సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు హేమలతను శుక్రవారం తిరుపతి పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి కృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కేవీబీపురం మండల యువకులు శాలువలు కప్పి గజమాలతో సన్మానించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు, వాసు నాయుడు, ప్రధాన కార్యదర్శి రాము చౌదరి, కరపారెడ్డి బాలు,నాగరాజు, తరణి చెత్యన, గుణశేఖర్, నవీన్, రుద్ర, వెంకయ్య, మనోజ్ పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న పాల వెల్లువను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి జిల్లా పాల సేకరణ అధికారి మధు తెలిపారు. పుత్తూరు రూరల్ మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో సచివాలయ భవనం జగనన్న పాలవెలువ రైతులతో, పాల సేకరణ రూట్ ఆఫీసర్, మెంటారు వారి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పాల కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ విరిత దేవేంద్ర రెడ్డి, సిరుగు రాజుపాలెం గ్రామ సర్పంచ్ మోహన్ మురళి, పంచా యతీ కార్య దర్శులు నరేష్ కుమార్, వెలుగు సిసి, అధికారులు, వాలంటీర్లు, సంఘమిత్రలు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్యక్ష నియామకంపై గ్రామ కమిటీల ఆక్షేపణ



ప్రజాశక్తి -పిచ్చాటూరు: టీడీపీ నూతన మండల అధ్యక్షుడి ఎంపికపై టీడీపీ గ్రామఅధ్యక్ష, గ్రామ కమిటీలు ఆక్షేపించారు. మండల కేంద్రమైన పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో శుక్ర వారం మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఇళంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 21 పంచాయతీ గ్రామ అధ్యక్షులు కమిటీలు టీడీపీ సర్పంచ్‌లు సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం పునఃపరిశీలించి ఇళంగోవన్ రెడ్డికి టీడీపీ అధ్యక్ష పదవి ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్‌లు శివకృష్ణమానాయుడు, దిలీప్, ప్రతాప్, మనోహర్, ఢిల్లీ రవినాయుడు, వాసు విజయకుమార్‌నాయుడు, జయచంద్ర నాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన వీఆర్ఓ అసోసియేషన్



ప్రజాశక్తి -బిఎన్‌కండ్రిగ : సూళ్లూరుపేటలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సూళ్లూరుపేట డివిజన్ వీఆర్వో అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరత్నం, సెక్రటరీ భాస్కర్, రెవెన్యూ డివిజన్ వీఆర్వోలు మురళీకృష్ణ, కలిసి ఆర్డీవో రోజమాండ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ డివిజన్లో వీఆర్వోలందరూ కలిసికట్టుగా పనిచేస్తామని, తమపై అధికారులకు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా సకాలంలో తమ విధులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు భాస్కర్, జగదీష్, ప్రసాద్, రంగయ్య, మోహన్, మురళి పాల్గొన్నారు.

గడపగడపకు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్

ప్రజాశక్తి-గూడూరు: మండలంలోని నెల్లటూరు సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. ప్రతి ఇంటి గడపకూ వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొన్నారు. లేని పక్షంలో సంబంధిత అధికారులకు చేరవేసి ప్రతి లబ్దిదారునికి జగన్న సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దయాకర్ యాదవ్, సాయి యాదవ్, జెడ్పీటీసీ ఊతుకురు యామిని, ఫణీంద్ర, బుదురు దయాకర్, వినీష్, శంకరయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ మహిళా సాధికారతపై అధ్యయనం చేయాలి

మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ రత్నకుమారి



ప్రజాశక్తి - క్యాంపస్ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, పరిశోధన ఆలయాలు సంస్థలు అన్నీ కూడా సంపూర్ణ మహిళా సాధికారత దిశగా భారతదేశం ఏ విధంగా అడుగులు వేయచ్చు అనే అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య శెట్టిపల్లి రత్నకుమారి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం సావేరి అతిథి గృహంలో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా స్థూల ఆర్థిక అంశాల పైన కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్త్రీలు పురుషులు సమిష్టి బాధ్యతగా కృషి చేసినప్పుడే లింగ సమానత్వం సాధించగలమన్నారు. అన్ని రంగాల్లో స్త్రీలకు సమాన అవకాశాలు హోదా ప్రాధాన్యత కల్పించాలి అన్నారు. లింగ సమానత్వం తోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని దేశ ఆర్థిక అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు.

బాలాయపల్లి: లింగ వివిక్షతకు ముగింపు పలుకుదామని అంగనవాడి సూపర్వైజర్ రాజేశ్వరి పేర్కొన్నారు. శుక్ర వారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు క్రాంతి పథకం సిబ్బంది ఆధ్వర్యంలో లింగ వివిక్షతపై ర్యాలీ నిర్వహించారు.

ఓజిలి: స్త్రీల హక్కుల్ని కాపాడాలని మండల కేంద్రంలో ఎంపీడీవో రజనీకాంత్, ఏపిఎం నిర్మలమ్మ ,ఏరియా కోఆర్డినేటర్ మురళి ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

దొరవారిసత్రం: లింగ వివక్షతను సమాజం నుంచి పారదోలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో సింగయ్య అన్నారు ఆయన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన లింగ వివక్షత ర్యాలీ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోట:మండలంలోని స్థానిక వైయస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో పొదుపు మహిళలు మహిళల భద్రతపై అవగాహన కల్పించాలని ర్యాలీని చేపట్టారు. వైయస్సార్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రత్నయ్య ఆధ్వర్యంలో చేపట్టిన మహిళల భద్రతపై ర్యాలీలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీపీ దాసరి అంజమ్మ,ఎంపీడీవో భవాని, ఎస్సై పుల్లయ్యలు పాల్గొన్నారు.

పాకాల: మండలంలో వెలుగు ఏపీఎం కోమలాదేవి, పాకాల జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని వెలుగు డ్వాక్రా మహిళలు, విద్యార్థినీలతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ లోకనాథం, ఎంఈఓలు ర్యాలీలో పాల్గొని వారి మద్దతును తెలిపారు.

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమనాడు పంచాయతీలో శుక్రవారం లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచారంలో భాగంగా పేదరిక నిర్మూలన సంస్థ, లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో తొండమానుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఏ.పి.ఎమ్ మునెయ్య పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

సిఐటియు నాయకులు తంజావూరు మురళి పిలుపు



ప్రజాశక్తి-కోట: ఆటో డ్రైవర్ల యూనియన్ బలోపేతం కావాలని ఆటో డ్రైవర్ యూనియన్ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ మెంబెర్ తంజావూరు మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం కోట మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో డిసెంబరు నాలుగో తేదీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్లపై వేధింపులు అరికట్టాలని, సమగ్రమైన చట్టాలను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల. వెంకటేశ్వర్లు, కోట మండల సీఐటీయూ గౌరవాధ్యక్షులు కర్లపూడి రమణయ్య, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు నాగభూషణం, రామచంద్రయ్య, భాషా, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయడుపేట సుందర రామిరెడ్డి భవన్ సీఐటీయూ కార్యాలయంలో ఆటో డ్రైవర్ల మండల మహాసభ చాపల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తంజావూరు మురళి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ముకుందా, మెనకురు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు సీఐటీయూ అండగా ఉంటుందనీ భరోసా కల్పించారు. అనంతరం 8 మంది తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జనార్ధన్, భూపయ్య, ఇలియజ్, బత్తీయ్య, సుబ్రమణ్యం తదితరులు ఎన్నికయ్యారు.

సాగుచేస్తున్న భూములకు పట్టాలివ్వాలి : సిపిఎం



ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడులో నివాసముంటున్న కుటుంబాలు సాగుచేస్తున్న భూములకు పట్టాలివ్వాలని శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం దగ్గర సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎంరమేష్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా నుండి ఏవిఆర్ కండ్రిగ, కన్నవరం, మదనంబేడు, అంబకం, జడేరి గ్రామాలలో నివాసం ఉంటున్న కుటుంబాలకు పట్టాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కేవిపిఎస్ మండల కార్యదర్శి టీ.శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు గడపగడప కార్యక్రమంలో నిమగ్నమై పేదలు నివాసం ఉంటున్న స్థలాల పక్కనే మట్టి తరలించడం అన్యాయమని, క్వారీలను రద్దుచేసి గడపగడప కార్యక్రమానికి వెళితే బాగుంటుందని అన్నారు. డిప్యూటీ తహశీల్దార్‌కి వ్యక్తిగత అర్జీలు సమర్పించారు. కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.గౌరీ, ఆర్లు కృష్ణయ్య, సెల్వి సావిత్రి, యేసు, సుబ్రహ్మణ్యం, అమ్ములు, రామచంద్రయ్య, మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలంలోకి దారివ్వాల్సిందే : ఆర్డీఓ



ప్రజాశక్తి -బాలాయపల్లి: వ్యవసాయ పొలంలోకి వెళ్లేదారులను ఆక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వాక్యాం గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు దారిలేదని ఫిర్యాదు మేరకు గూడూరు ఆర్డీవో సంఘటనా స్థలాన్ని పరిశీలించి దారి పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ పొలంలోకి వెళుతున్న దారులను ఆక్రమించడం సవాబు కాదన్నారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి:

నాడు- నేడు పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆర్డీఓ ఆదేశించారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్‌తోపాటు గేటు ఏర్పాటు చేయాలని ఆదేశించారు పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ఎప్పటికప్పుడు పనుల్లో పరిశీలన తప్పనిసరన్నారు. ఇక నిండలి గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట తహశీల్దార్ అజిముతుల్లఖాన్, ఎంపీడీవో వినీల్ కుమార్, పోలీసులు మండల శాఖ అధికారులు గ్రామ సర్పంచి తదితరులు ఉన్నారు.

ఖజామియా కుటుంబాన్ని పరామర్శించిన బొల్లినేని



ఖాజామియా మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న బొల్లినేని

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని రామలింగాపురం పంచాయతీలో నివాసముంటున్న ఖజామియా (వడమాల సాహెబ్) అనారోగ్య కారణంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధం నాయుడు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఖజామియా మృతి గ్రామానికి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్ పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన కోటా



ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళగిరిలో గురువారం నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట.చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో నాయి బ్రాహ్మణలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామనీ, వాళ్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

రక్తం కొరతతో ఏ ప్రాణమూ పోకూడదు: కిరణ్ వర్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భారతదేశంలో ఇక ఎన్నడూ రక్తం కొరతతో ఏ ప్రాణం పోకూడదని ఇందుకోసం దేశంలోని ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో పాదయాత్ర చేస్తున్నానని ఢిల్లీకి చెందిన కిరణ్ వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పలు రాజకీయ ప్రముఖులు, సినీ హీరోల పుట్టినరోజు వంటి కార్యక్రమాలకు ఎలా సంఘటితంగా రక్తదానం చేస్తారో అలానే నిండు ప్రాణాన్ని కాపాడడానికి అవసరమైన రక్తాన్ని ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు..

విజ్ఞానగిరి నిర్వాసితులను ఆదుకుంటాం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విజ్ఞానగిరిపై వినాయక మండపం నిర్మాణంలో నిర్వాసితులయ్యే వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరి పై శుక్ర వారం రెవెన్యూ సర్వే చేపట్టారు. నూతన వినాయక మండపం నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న కొన్ని గృహాలను తొలగించాలని గుర్తించారు. అయితే స్థానికులు తమకు పునరావాసం పరిహారం కల్పించకుంటే ఖాళీ చేసేది లేదని స్పష్టం చేయడంతో అందుకు అధికారులు అంగీకరించారు.

జగనన్న విద్యా కానుక వివరాలు పూర్తి చేయండి

ఏ.ఎం.వో శివశంకరయ్య

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: విద్యాకానుకకు సంబంధించి వంద శాతం అథెంటికేషన్ పూర్తి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా అకడమిక్ మానిటరింగ్ కో -ఆర్డినేటర్ శివ శంకరయ్య అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం సీఆర్పీలు, ఎంఆర్సీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలో 12 వేల మంది విద్యార్థులకు జగనన్న కిట్లు అందించగా ఇప్పటి వరకు 8 వేల మంది విద్యార్థులకు మాత్రమే అథెంటికేషన్ పూర్తయినట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు విధిగా తమ పాఠశాల పరిధిలో శనివారం సాయంత్రం లోపు వంద శాతం పూర్తి చేయించాలని కోరారు. పాఠశాలల్లో టెరల్ కార్యక్రమం అమలు తీరును విధిగా పరిశీలించి ప్రతి వారం నివేదిక పంపాల్సిందిగా చెప్పారు. ఎం.ఈ.వో భువ నేశ్వరి., టెరల్ ప్రోగ్రామ్ జిల్లా కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

ఎస్వీయు ఆచార్యులకు జాతీయస్థాయి అవార్డు



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గణిత విభాగం ఆచార్యులు డాక్టర్ ఏ. సుధాకరయ్యకు జాతీయస్థాయిలో బోధనా, పరిశోధన రంగాలలో విశేషంగా కృషి చేసిన వారికి అందించే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ- 2022 అవార్డు లభించింది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి కుల సజీవులు ఆచార్య ఓఎండి హుస్సేన్ పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ అభినందించారు. వర్సిటీలోని పలువురు ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అపస్మారక స్థితిలో భక్తురాలు

ప్రజాశక్తి-తిరుచానూరు: తమిళనాడు రామానుజ కూటమికి చెందిన ఓ భక్తురాలు అమ్మవారి సేవలో ఉన్న ఈమె కాసేపు విశ్రమించేందుకు ఆలయం ముందు టీ తాగుతుండగా తృటిలో స్పృహతప్పి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమె స్థితిని గమనించిన తోటి భక్తులు టీటీడీ సెక్యూరిటీకి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఆమెను తిరుపతి రుయాకు తరలించారు. వివరాల్లోకి వెళితే.. పెద్దజీయం గారి సత్రంలోని బృందంలోని ఒక్కరైన ఈమె అమ్మవారి వాహన సేవ చేసేందుకు వచ్చింది. ఈమెకు ఈ పరిస్థితి ఎర్పడడం చాలా ఆందోళన కరమని సాటి భక్తులు అభిప్రాయపడుతున్నారు.

సమీర్ శర్మకు సాదర వీడ్కోలు

ప్రజాశక్తి-రేణిగుంట: ఆం.ప్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమయ్యారు. వీరికి జిల్లా కలెక్టర్ కే.వెంకట రమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ రాజ్ కిషోర్, సిఎస్ఓ రాజశేఖర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, లైజన్ అధికారి చెన్నయ్య సాదర వీడ్కోలు పలికారు.

రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని గోపాలకృష్ణపురంలో ప్రభుత్వం ద్వారా సబ్సిడి వేరుశనగ కాయలను మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి రైతులకి పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, పుత్తూరు వ్యవసాయ ఉపసంచాల రమేష్ రాజు, మురళి అగ్రికల్చర్ అసిస్టెంట్, గోపాల కృష్ణపురం పంచాయతీ సెక్రటరీ ఇన్‌చార్జ్ సుజత, సర్పంచ్ డి.వేలా యుదమ్, కో-ఆప్షన్ మెంబర్ యస్. రాంబత్తయ్య పుత్తూరు, ఎంపిటిసి పి.కాంతమ్మ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఎల్ఐసి బ్రాంచ్-2ను ప్రారంభించిన ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలో నూతనంగా నిర్మించిన ఎల్ఐసి బ్రాంచ్-2ను తిరుపతి పర్యటనలో భాగంగా ఎల్ఐసి ఛైర్‌పర్సన్ ఎం.ఆర్.కుమార్ ప్రారంభించారు. భవనం ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎం. జగన్నాథ్, సౌత్ సెంట్రల్ జోన్ ఆర్ఎం విద్యానంద్, సౌత్ సెంట్రల్ జోనల్ చీఫ్ ఇంజినీర్ వినీత్ శ్రీవత్సవ, బ్రాంచ్ మేనేజర్ శశికుమార్ పాల్గొన్నారు.



బ్రాంచ్ సిబ్బందితో ఛైర్‌పర్సన్ ఎం.ఆర్.కుమార్

సైకిల్‌పై నుండి పడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - ఓజిలి: బడికి వెళ్లి వస్తానని తల్లిదండ్రులకు చెప్పి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన కొడుకును చూసి కన్నీటి శోకంలో మునిగిన తల్లిదండ్రుల గాధ మండల పరిధిలోని కరబల్లవోలు గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికుల వివరాలు మేరకు...చిల్లమానుచేను జెడ్పీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తిట్ల నవదీప్ (15) రోజులాగే కరబల్లవోలు నుండి చిల్లమానుచేను పాఠశాలకు సైకిల్‌పై వెళుతున్న సమయంలో అదే మార్గంలో వెళ్తున్న ఆటోని పట్టుకొని వెళ్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు హుటాహుటిన నాయుడుపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా మార్గంమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై ఏఎస్ఐ రాధా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

తిరుమల మెట్ల మార్గంలో భక్తుడు...

తిరుమల : అలిపిరి మెట్ల మార్గంలో భక్తుడు గుండెపోటుతో మృతిచెందాడు. మొక్కు తీర్చుకునేందుకు మెట్లు ఎక్కుతుండగా గుండెపోటు వచ్చింది. 1540 మెట్టు వద్ద ఈ ఘటన జరిగింది. మృతుడు కరీంనగర్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ శివప్రసాద్‌గా ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించారు.

అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్



ప్రజాశక్తి -తిరుపతి సిటీ : వివిధ ప్రాంతాల్లో పలు నేరాలుకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 56 గ్రాముల బంగారు నగలు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ ఎస్పీ విమల కుమారి తెలిపారు. స్థానిక క్రైమ్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్పి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వెస్ట్ డిఎస్పి నర్సప్ప ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి-అలిపిరి మెయిన్ రోడ్డు, ఐఐఎస్ కాలేజ్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. యం.ఆర్ పల్లి సి.ఐ సురేంద్ర రెడ్డికి వచ్చిన అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేపట్టారు. పోలీసులు చూసి పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారు తిరుపతి సంజయ్ నగర్‌కు చెందిన పులి నరేష్(42), అశోక్ నగర్ కు చెందిన సుంకర(44)గా గుర్తించారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి, దొంగతనాలు చేసి ఇదివరకే పలు మార్లు తిరుచానూరు, పుత్తూరు, నగిరి, కోడూరు, చంద్రగిరి, వెదురు కుప్పం, శ్రీకాళహస్తి పోలీస్ వారు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నిందితులను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులను ఆమె అభినందించారు.

అగ్గిపెట్టె ఇవ్వలేదని కొట్టి చంపాడు



ప్రజాశక్తి -తిరుపతి సిటీ: బీడీ తాగేందుకు అగ్గిపెట్టె ఇవ్వలేదని వద్దుని ఓ యువకుడు రాయితో కొట్టి చంపాడని వెస్ట్ డిఎస్పి నరసప్ప తెలిపారు. స్థానిక ఎస్వీయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ రాత్రి తిరుపతి చంద్రగిరి మెయిన్ రోడ్ లోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ బస్సు సెంటర్ వద్ద 70 సంవత్సరాల వయసు గల ఓ వద్దుడు హత్య చేయబడ్డాడని తెలిపారు. ఇందిరా నగర్ కు చెందిన చలపతి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు పై దర్యాప్తు చేపట్టామన్నారు. మతుడు జేబులో ఉన్న విస్టింగ్ కార్డు ద్వారా అతని కుమార్తె జీవన రాణిని సంప్రదించామన్నారు. మతుడు విజయవాడకు చెందిన రేపాకుల లక్ష్మణరావు(70)గా గుర్తించామన్నారు. ఇంటిలో భార్యతో గొడవపడి ఇల్లు వదిలి తిరుపతికి వచ్చి భిక్షాటన చేసుకొని జీవిస్తున్నాడని వెల్లడించారు. మతి చెందిన ప్రాంతం సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. హత్య చేసిన ముద్దాయి అనంతపురం జిల్లా గుంతకల్లు శ్రీలంక కాలనీ మిల్లు ఏరియాకు చెందిన ఆర్మూర్ మణిరత్నం (34)గా గుర్తించామని తెలిపారు. నిందితున్ని ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులో తీసుకు న్నారన్నారు. విచారణలో హత్యకు గల కారణం తెలిసిందన్నారు. సీఐ రవీంద్రానాథ్, ఎస్ఐ అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీపీ పద్ధతులతో రైతులకు అధిక ఆదాయం

ప్రజాశక్తి- నాయుడుపేట: నాయుడుపేట సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాలైన నాయుడుపేట, కోట, వాకాడు, చిట్టమూరు, పెళ్లకూరు మండలాల విఏఏలకు, విహెచ్ఏలకు, ఎంఐ ఓలకు శుక్రవారం నాయుడుపేట ఏడీఏ కార్యాలయంలో ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయుడుపేట ఇన్‌చార్జ్ ఏడీఏ గోపినాయక్, ఏపీ ఎంఐపీ పీడీ సతీష్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొని పొలంబడి, తోటబడిల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నాయుడుపేట సబ్ డివిజన్ ఐదు మండలాల ఏఓలు గణేష్, నిరంజన్ కుమార్, దీప, సురేంద్ర ప్రసాద్, ప్రవీణవి ఏ ఏ లు సర్టిఫికేషన్ అధికారి వాసుదేవ రెడ్డి, ప్రజాప్రగతి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సలీం కుటుంబానికి రూ. 50లక్షల పరిహారమివ్వాలి

ఫ్యాక్టరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గూడూరు రూరల్: మండలంలోని మంగళపూరు పంచాయతీలో ఉన్న కలర్‌షైన్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు సలీం కుటుంబానికి రూ.50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలర్ షైన్ కంపెనీ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం అందించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోసం ఈ నెల 27న విజయవాడలోని ఎంబి భవన్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర నాయుడు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తారని హామీ ఇచ్చారని, కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వంకు సమస్య తెలిసేలా ఐక్యత చాటడానికి ప్రతి ఒక్కరూ సదస్సుకు రావాలని కోరారు.